




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, జనవరి 27, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# స్వీయశక్తిని ప్రపంచానికి చాటిన భారత్

**కర్తవ్య పథ్‌పై సైనిక సత్తా ప్రదర్శన.. ఆపరేషన్ సిందూర్ నుంచి దేశీయ క్షిపణుల దాకా**

**భైరవ్ బెటాలియన్ తొలి కవాతు.. 'వందే మాతరం' థీమ్‌తో ఘన పరేడ్**

**ఈయూ నేతల సమక్షంలో రాష్ట్రపతి గౌరవ వందనం**

న్యూఢిల్లీ: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజధానిలో ఘనంగా జరిగాయి. కర్తవ్య పథ్ వేదికగా జరిగిన పరేడ్‌లో దేశం సాధించిన స్వీయరక్షణ సామర్థ్యం, సైనిక శక్తి ప్రపంచానికి స్పష్టంగా కనబడింది. ముఖ్య అతిథులుగా హాజరైన యూరోపియన్ యూనియన్ నేతల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు, ప్రముఖ రాజకీయ నేతలు, విదేశీ దౌత్యవేత్తలు పాల్గొన్నారు. కర్తవ్య పథ్ అంతటా జాతీయ గౌరవం, దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది. రాష్ట్రపతి భవన్ నుంచి సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి రాష్ట్రపతి పరేడ్ స్థలానికి చేరుకున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్‌కుమార్ కమాండర్‌గా వ్యవహరించారు. పరేడ్‌లో భారత భూసేన, నౌకాదళం, వైమానిక దళాలు తమ సత్తాను ప్రదర్శించాయి. అర్జున్ ప్రధాన యుద్ధట్యాంకు, టీనైంటీ భీష్మ, ధ్రువ్ హెలికాప్టర్, నాగ్ క్షిపణి వ్యవస్థ, రోబోటిక్ శునకాలు, డ్రైవర్ రహిత వాహనాలు

(మిగతా 2వ పేజీలో)

# జోడు గుర్రాల్లా రాష్ట్ర అభివృద్ధి



**సంక్షేమం, వ్యవసాయం సమాంతర ప్రయాణం**

**రెండేళ్లలో తెలంగాణలో విస్తృత పురోగతి**

**రైతు రుణమాఫీ నుంచి యువత ఉద్యోగాల దాకా**

**మహిళా ఆర్థిక శక్తికి పెద్దపీట**

**గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

హైదరాబాద్: గత రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, వ్యవసాయం, మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఐటీ రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. గవర్నర్ సైనిక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, సైనికపోలీస్ దళాల గౌరవ వందనం స్వీకరించారు.

**'తెలంగాణ రైజింగ్ విజన్2047'**

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 'తెలంగాణ రైజింగ్ విజన్2047' పత్రం భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతాల అభివృద్ధిని సమతుల్యంగా తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యం**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ విధానాలకు కేంద్రబిందువని గవర్నర్ స్పష్టం చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. రూ.20,617 కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం ద్వారా 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. రైతుభరోసా కింద ఎకరాకు అందించే సహాయాన్ని రూ.12,000కు పెంచడం, సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం రైతులకు ఊరటనిచ్చిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 72 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.17,079 కోట్లకు పైగా రైతులకు చెల్లింపులు చేసినట్లు వివరించారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడమే కాకుండా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తోందన్నారు. భూమి సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో

(మిగతా 2వ పేజీలో)



## సొంత గూటికి అరూరి రమేశ్

బీజేపీకి రాజీనామా చేసిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే

త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం



## బస్సును ఆపి ప్రాణాలు కాపాడాడు

ఛాతీలో నొప్పి వచ్చినా బాధ్యతను మరిచిపోలేదు

ప్రయాణికులను సురక్షితంగా దింపిన డ్రైవర్

ఆస్పత్రికి వెళ్తుండగా గుండెపోటుతో మృతి

కట్టవరపు నాగరాజు త్యాగానికి కన్నీటి నివాళి



## కొత్త పార్టీ దిశగా కవిత అడుగులు.. ఈసీకి దరఖాస్తు

ఢిల్లీ వెళ్లి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసిన జాగృతి ప్రతినిధులు

మరో మూడు నెలల్లో పార్టీకి గుర్తింపు లభించే అవకాశం

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బరిలోకి దిగనున్న 'జాగృతి'!

## సిట్ విచారణకు సంతోష్‌రావు

**ప్రభాకర్‌రావు నియామకంపైనే ప్రధానంగా ప్రశ్నలు**

**ఇప్పటికే హరీశ్, కేటీఆర్‌ల వాంగ్మూలాలు నమోదు**

**దర్యాప్తు దిశపై పెరుగుతున్న రాజకీయ ఆసక్తి**



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో ప్రత్యేక దర్యాప్తు బృందం మరో కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో భారాస నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావును విచారణకు హాజరుకావాలని సిట్ నోటీసులు జారీ చేసింది. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో హాజరుకావాలంటూ ఆయనకు పిలుపునిచ్చింది. ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి పలు అంశాలపై సమాచారం సేకరించేందుకే ఈ విచారణ చేపట్టినట్లు సిట్ అధికారులు పేర్కొన్నారు. ఇదే కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



# మాదకద్రవ్య ముఠాలపై కఠిన చర్యలు

ఎక్సైజ్ శాఖకు ఆయుధాలపై పరిశీలన

అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించబోమన్న మంత్రి జూపల్లి

కానిస్టేబుల్ సౌమ్యకు ప్రభుత్వం పూర్తి అండ

సీఎం రేవంత్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు

## రాజకీయ కక్షతోనే ట్యాపింగ్ విచారణ

**మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు నోటీసులపై కేటీఆర్ తీవ్ర విమర్శ**

**'అసలు బాధ్యులను వదిలి ప్రతిపక్ష నేతలనే టార్గెట్ చేస్తున్నారు'**

**టీవీ సీరియల్‌లా మారిన దర్యాప్తు ప్రక్రియ**

**అటెన్షన్ డైవర్షన్ రాజకీయమేనని ఆరోపణ**

**గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తామని ప్రకటన**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తీరుపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విచారణ ప్రక్రియ మొత్తం రాజకీయ కక్షసాధింపుగా

(మిగతా 2వ పేజీలో)

# తాజ్ పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్ లో విజేతలకు ట్రోఫీలను అందించిన ఎస్సై అనిల్‌కుమార్

## యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని క్రీడల నిర్వహణ -- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి -- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భవనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నిర్వహించిన (టి పి ఎల్) ప్రీమియర్ లీగ్ కు క్రికెట్ టోర్నమెంట్స్ గత మూడు రోజులుగా 6 టీములుగా చేసుకొని క్రీడల ముగింపు వేదికలో స్టార్ యూత్, విజయ్ యూత్ తలపడగా టోర్నమెంట్ స్టార్ యూత్ గెలుపొందడం జరిగింది. విజేత యూత్ టీంకు ద్వితీయ బహుమతి అందుకున్నారు ఈ విజేతలకు ట్రోఫీలను నగదు బహుమతులను ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ కుమార్ హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు క్రీడా కూట కింద ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు

**సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ**

యువతలో శారీరక దృఢత్వం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామీణ క్రీడలలో యువత పాల్గొనడం క్రీడల పట్ల వారి ఆసక్తికి అద్దం పడుతుందన్నారు యువత చెడు అలవాట్ల బారిన పడటం ఆందోళన కలిగించే అంశమన్నారు నేటి పిల్లలను చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల వైపు మళ్లించే బాధ్యత తల్లితండ్రులు గురువులపై ఉందన్నారు యువతను మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర క్రీడలు పోషిస్తాయని తెలిపారు

**సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ మాట్లాడుతూ**

క్రీడలతో శరీర దృడుత్వంతో పాటు పరిపక్వత పెరుగుతుందన్నారు. ఏ పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడలను నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తాజ్‌పూర్‌లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్**

**రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా**

**ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకుందాం.!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో 77వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ నేటి మన స్వాతంత్ర సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలితం అని అన్నారు. భారత పౌరులుగా ప్రతి ఒక్కరం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకై ధ్యేయంగా నడుచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్ కె గాలిబ్, బోమ్మారపు రామకృష్ణ, బొమ్మనపు లక్ష్మి, బిట్కూరి మహేష్, వరిగంటి మానస, ఎస్ కే హైమద్, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, కారోబార్ సుగుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, స్కూల్ చైర్మన్ వరుగంటి రమ్య ,వైస్ చైర్మన్ అనురాధ గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు



# మీర్‌పేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ అనిల్ యాదవ్**

బాలాపూర్, వార్త మిర్రర్ : జాతీయ 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి మీర్ పేట్ 60వ డివిజన్ లోని ధాతునగర్, శ్రీసాయి కృప నగర్, తిరుమల నగర్, జయభారత్ నగర్ , సాయి సామ్రాట్ నగర్, విజయపురి కాలని, ఒల్డ్ పాశ్ కాలని, ఫేస్1, 2 , 3, కమల నగర్ కాలని , దాసరి నారాయణ రావు కాలని మున్నూరు కాపు సంఘం మరియు వివిధ కాలనీలో మీర్ పేట్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కాలని ఆసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ ఆలయ ధర్మకర్త మేకల యాదగిరి, అబ్బనమోని గోపి యాదవ్ , బోమ్మకంటి దయానంద్ ముదిరాజ్ , జక్కుల గోపాల్ యాదవ్ , భీమరాజు బిక్షపతి, ఐతరాజు వెంకటేశ్, మామిడి ప్రమోద్, తరాల శంకర్, జక్కుల మహేశ్ యాదవ్, వర్ధం నాగేశ్ యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, భూతరాజు చందు, బక్కతట్ల కృష్ణ యాదవ్ , డోల రమేశ్ లు పాల్గొన్నారు







## హయత్ నగర్ పద్మావతి కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాలనీ ప్రెసిడెంట్ బండారు సుధాకర్ రెడ్డి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ పద్మావతి కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కాలనీ ప్రెసిడెంట్ బండారు సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి కాలనీ ప్రజలకు గణతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి మన స్వాతంత్ర సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలితం అని అన్నారు. భారత పౌరులుగా ప్రతి ఒక్కరం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్యం పరిరక్షణకై నడుచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు






## ఎన్‌ఎఫ్‌సిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

కాప్రా, వార్తా మిర్రర్, జనవరి 26:ఎన్ ఎఫ్ సి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎఫ్ సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కమాండెంట్, సీఐఎస్ఎఫ్ సమక్షంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ కవాతు ను తనిఖీ చేశారు. సి.ఐ.ఎస్.ఎఫ్.,ఎన్.ఎఫ్.సి.అగ్నిమాపక సేవల బృందం,పాఠశాల పిల్లలు, డాగ్ స్క్వాడ్ లు ప్రదర్శనలు నిర్వహించాయి.వారి విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సి.ఐ.ఎస్.ఎఫ్.,ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కసరత్తు ఎన్.ఎఫ్.సి. ఫైర్ డ్రిల్ నిర్వహించాయి.

**వేడుకల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది**

చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎన్ఎఫ్సి సభను ఉద్దేశించి ప్రసంగించారు.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.అణు ఇంధన శాఖ చేపట్టిన కార్యకలాపాలు,విజయాలు ముఖ్యంగా జనరల్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ దేశంలో సైన్స్, టెక్నాలజీలో అభివృద్ధి, ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తు తరాలకు మరింత సాధించడం కోసం కష్టపడి పనిచేసే విధంగా నేర్చుకోవాలని స్కూలు పిల్లలను డాక్టర్ కపూర్ ప్రోత్సహించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

## సిట్ విచారణకు సంతోష్‌రావు

హరీశ్‌రావు, కేటీఆర్‌లను విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే మరింత విచారణకు కూడా పిలుస్తామని అప్పట్లో సిట్ స్పష్టం చేసింది. రెండేళ్ల క్రితం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో పలువురు పోలీసు అధికారులు అరెస్టయ్యారు. ప్రధాన నిందితుడిగా పేర్కొంటున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు గతంలో అమెరికాలో ఉండగా, గత జూన్‌లో స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాత దర్యాప్తు వేగం పెరిగింది. ఇటీవల సిట్ బాధ్యతలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు ప్రభుత్వం అప్పగించింది. సిట్ దృష్టి ప్రధానంగా ప్రభాకర్‌రావు నియామకంపైనే కేంద్రీకృతమై ఉంది. ఎస్ఐబీ ఐజీగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయనను నిఘా విభాగాధిపతిగా నియమించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత కీలకమైన నిఘా విభాగ బాధ్యతలను పదవీ విరమణ చేసిన అధికారికి అప్పగించడం అరుదైన పరిణామమని సిట్ భావిస్తోంది. నిఘా విభాగం, ఎస్ఐబీ రెండింటికీ ఒకే వ్యక్తి ఇన్‌ఛార్జిగా ఉండటం ద్వారానే ట్యాపింగ్ జరిగిందని సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ నియామకం ఎవరి నిర్ణయంతో జరిగిందన్నది, ఆదేశాలు ఎవరిచ్చారన్నది తేల్చడమే సిట్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే అంశంపై కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ఓఎస్డీగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డిని కూడా సిట్ ఇప్పటికే విచారించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అదే కోణంలో సంతోష్‌రావును ప్రశ్నించేందుకు సిద్ధమైంది. ఇదిలా ఉండగా, సిట్ నోటీసులపై సంతోష్‌రావు స్పందించారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, విచారణకు హాజరై పూర్తిస్థాయిలో సహకరిస్తానని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సంతోష్‌రావు విచారణతో ఈ కేసు దర్యాప్తు ఎటువైపు మలుపు తిరుగుతుందన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో పెరుగుతోంది.

# కాప్రా ప్రెస్ క్లబ్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హక్కులతో పాటు బాధ్యతలు కూడా రాజ్యాంగం ఇచ్చింది-కుషాయిగూడ ఏసీపీ**

కాప్రా,వార్త మిర్రర్, జనవరి 26:కాప్రా ప్రెస్ క్లబ్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని కుషాయిగూడ ఏసీపీ వెంకట్?రెడ్డి అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్?రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు. వారి త్యాగ ఫలితంగానే నేడు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా కొనసాగుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడంతో పాటు, ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించాలన్నారు.చట్టపాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు, పోలీసులు,మీడియా సమన్వయంతోనే శాంతి భద్రతలు మరింత పటిష్టంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్?హెచ్?వో భాస్కర్?రెడ్డి, ఎస్సై సాయిలు, మాజీ కార్పొరేటర్ పావని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త



అంజిరెడ్డి, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంపల్లి పద్మ రెడ్డి, బెలిదే అశోక్, పటేల్ నర్సింహులు, వెంకటేష్, కీర్తిశ్రీనివాస్, దొమ్మాటి కిరణ్?కుమార్, జీకే ఆంజనేయులు, యాటరాజు, గుమ్మడి హరిప్రసాద్, రామచంద్ర మూర్తి, దిలీప్ కుమార్, గంగి కృష్ణ, రోజారాణి, వెంకటపురం రవి, రమేష్, మమత, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జాతీయ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతను ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ కార్పొరేటర్లు మహిపాల్ యాదవ్, నగేష్ నాయక్ కు లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి శ్యామ్ లేటి కృష్ణ, రామస్వామి, అశోక్, జగన్,శంకర్ నాయక్, సర్దార్,నరేష్,సురేష్, మోహన్ రెడ్డి,సురేష్ నాయక్,అశోక్,ఫిరోజ్, అఫ్రోజ్,ఇమ్రోజ్,శెంకర్ నాయక్, జాశ్వ, సుధాకర్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మియాపూర్ వార్త మిర్రర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహబూబ్ పేట్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి శేరిలింగంపల్లి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగుర వేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గణేష్ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోగమని అభినందించారు.పేద ప్రజలు, పార్టీకి చేస్తున్న సేవలు పార్టీ గుర్తించి గణేష్ కు మంచి అవకాశం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం లో పలు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.



# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

చందానగర్ వార్త మిర్రర్ : పీజేఆర్ స్టేడియం చందానగర్ లో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ దేశ ప్రజలందరికీ..దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి ప్రాణాలను సైతం లెక్కచేయని విరులందరినీ మనం స్మరించుకోవాల్సిన సమయం ఇదిఆత్యాగధనులు,స్ఫూర్తిప్రధాతలను గౌరవించుకుంటూ దేశ నవనిర్మాణంలో భాగస్వాములవడం మనందరి బాధ్యత. ప్రపంచపటంలో భారత్ ను సర్వతోముకాభివృద్ధి దిశగా అడుగు లేయించడంలో అండగా నిలవాలని కోరుకుంటూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి కాబట్టి ప్రజలందరిని చైతన్యవంతం చేసి వారికి హక్కులపై అవగాహన కల్పించడంలో పేదలకు సేవ చేసే కార్యక్రమంలో స్పందన సేవా సంస్థ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యాము,పి జే ఆర్ స్టేడియం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బేకరీ ఆనంద్, షేక్ సలీం, అలిగే వినోద్, అబ్బురబోయిన రవి, షేక్ హాజీ, కోళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



మాదాపూర్ వార్త మిర్రర్ : దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ డివిజన్ పరిధిలో లో నీ సాయి నగర్ అయ్యప్ప సొసైటీ,మెగా హిల్స్, గుట్టల బేగంపేట్ వడ్డెర బస్తి, కాకతీయ హిల్స్ వివిధ ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్



గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలు గణతంత్ర ఆత్మను చాటడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి సత్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కీసర, వార్త మిర్రర్,జనవరి 26: కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర ఎస్ హెచ్ ఓ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గేతాలపన అనంతరం ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగానికి ఉన్న విలువలను గుర్తు చేశారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు రమేష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ గుప్తా,నలంద స్కూల్స్ కరస్పాండెంట్ రాయల భాస్కర్ గుప్తా,వాసవి సత్రం ప్రతినిధి రాజు గుప్త,గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## మాదాపూర్ వార్డ్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో డీ.సీ. బాలకృష్ణ , కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.



## సిఐఎస్ఎఫ్ యూనిట్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్, జనవరి 26 :

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ హైదరాబాద్? లోని సిఐఎస్?ఎఫ్ యూనిట్ లో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమాండెంట్ జయ శంకర్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ అరుణేష్ రస్తోగి యూనిట్?లోని అన్ని స్థాయిల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన - రాసాల యాదయ్య సాగర్

**- విద్యార్థులకు బహుమతులు అందజేసిన రాసాల యాదయ్య సాగర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం నారాయణపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాసాల యాదయ్య సాగర్, 4వ వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్ తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాసాల యాదయ్య సాగర్ ను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాప్రా, వార్త మిర్రర్, జనవరి 26: కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పండాల శివకుమార్ గౌడ్ భరత మాత చిత్రపటానికి పూల మాల వేసి అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన ప్రజలే పాలకులు అనే ప్రజాస్వామ్య సూత్రానికి అధికారిక రూపం లభించిన రాజ్యాంగం అమలు అయిన రోజు అని భారతదేశ చరిత్రలో స్వేచ్ఛ, న్యాయం, సమానత్వానికి కొత్త అధ్యాయం ప్రారంభమైన రోజు అని వారన్నారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రముఖులు రాగుల వాసుదేవ ముదిరాజ్, చల్ల ప్రభాకర్, పంజాల బాబు గౌడ్, కొడకండ్ల యాదయ్య, సల్ల వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, దయానంద్, నలచెరువుల జనార్దన్, రాంగిరివార్ నర్సింగ్ రావు, సారా శ్రీధర్ ముదిరాజ్, ఎలక్ట్రికల్ అంజన్న, అనిల్ యాదవ్, బన్నాపురం నాగరాజు, బన్నాపురం భాస్కర్, నీరుడు బాబు, క్యాత దినేష్, రాజు, సత్తి, దూసరి శంకర్ గౌడ్, యదన్న, బాలరాజు, లవనం శ్రీనివాస్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, సాకేత్ గౌడ్, మార్కెట్ లక్ష్మీనారాయణ, మార్కెట్ రమేష్ ,మార్కెట్ చంద్రయ్య, మార్కెట్ యాదగిరి, రమేష్ చౌదరి, వీర బాబు, మనోహర్,రాంచందర్ గౌడ్, వివేక్, సాయి గౌడ్, మణి కిరణ్,సుధాకర్, బన్నాపురం సంజీవ, క్యాత కృష్ణ రావు,చంద్రమౌళి,దాసు, బిక్షపతి, కృష్ణ, నాని తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం వేడుకల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందించిన పూర్వ విద్యార్థులు

**- ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలి-- ఎస్ ఎస్ సి 1992 - 93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 వ ఘనతంత్ర దినోత్స వం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్స్ లను బహుకరించిన ఎస్ ఎస్ సి 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత తల్లిదండ్రుల పట్ల గౌరవం, విద్య బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, తోటి విద్యార్థుల పట్ల సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బిజెపి నాయకులు వంగరి రఘు, ఉపాధ్యాయులు బొమ్మగోని ముత్యాలు, రిపోర్టర్ నేతికార్ విజయ్, అనిల్ చారి, గుర్రం ఆంజనేయవరప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త వందనం రమేష్, మరియు ఉపాధ్యాయులు అనిల్, భిక్షంరెడ్డి, రమాదేవి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముత్యాలు, దుర్గాప్రసాద్, కృష్ణయ్య, మాధురి, విజయలక్ష్మి, విజయరాణి, రజిని దేవి, సంధ్య, కళావతి, ఉమామహేశ్వరీ, పద్మ, భాగ్య, అలివేలు పాల్గొన్నారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కోసం టూ కే రన్

### మత్తు రహిత భారత్ ఏర్పాటు కోసం విద్యార్థుల బాధ్యత ఎంతో అవసరం

### కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాపరెడ్డి పిలుపు

ఎల్బీనగర్ 26 జనవరి లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ వనస్థలిపురం ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వ్యసనంపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన సమాజం యొక్క నిర్మాణం కోసం నషా నషా ముక్తు భారత్ టుటూ కే రణ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. డ్రగ్ ఫ్రీ నినాదాలతో పాఠశాల ఆవరణము నుండి ప్రారంభమైక టూ కే రన్ ర్యాలీలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎస్పీలు సైదులు, శ్రీనివాస్ స్థానిక వనస్థలిపురం ఇన్స్పెక్టర్ తోట మహేష్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత పెడదారిన పట్ట కుండా మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూలు యజమాన్యాన్ని, లోటస్లాబ్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రగ్ ఫ్రీ పట్ల చేసిన విద్యార్థుల నినాదాలు, బుర్రకథ ఆహుతులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నషా ముక్తా భారత్ అభియాన్ విజయవంతం కావాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని గుర్తు చేశారు. విద్యార్థులు వెసన రహిత భారత్ కి దూతలుగా నిలవాలని, మత్తు పదార్థాల వ్యసనం పట్ల ప్రతి పాఠశాల



అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడమే కాకుండా సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలను విద్యార్థులు ముందుండి నడిపించాలని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ మంజులా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే ఇటువంటి మత్తుపదార్థాలపై అవగాహన కల్పించాలని, అట్టి బాధ్యత విద్యార్థులతో పాటు తల్లిదండ్రులపై కూడా ఎంతగానో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జోనల్ ప్రిన్సిపాల్ ఉషా కిరణ్, ప్రిన్సిపల్ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రియా, చైతన్య, స్వరూప రాణి, ఇన్చార్జీలు ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల చైర్మన్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# కుర్మపల్లి పాఠశాలలో నూతన గ్రామ పంచాయతీ కార్యవర్గానికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల లో 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశ్, ఉప సర్పంచ్ పుల్ల లత-మల్లేశ్, వార్డు సభ్యులు పుల్ల లావణ్య-శ్రీనివాస్, పుల్ల తిరుపతి, దయ్యాల బాలాజీ, పుల్ల మల్లేశం, దయ్యాల మధుకర్, గ్రామ మాజీ సర్పంచ్ మ్యాకల సుమలత-రాజమల్లు , మాజీ ఉప సర్పంచ్ పుల్ల మల్లేశం, గ్రామ కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్, పారిశుద్ధ్య కార్మికుడు చిలుముల లక్ష్మన్ లకు ప్రాథమిక పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్, ఉపాధ్యాయురాలు వోడ్నాల ప్రియాంక లు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగనవాడీ టీచర్ లత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దయ్యాల కొమురవ్వ-గంగమల్లయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, యూత్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు. నేటి కార్యక్రమం కు సర్పంచ్ బహుమతులు, స్వీట్లు ప్రదానం చేశారు. వారికి పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



# రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసి) లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 26

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జెఏసి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్యలు సంయుక్తంగా జెండ ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమ నెని కిరణ్ బాబు, సంయుక్త కార్యదర్శి తిరుమల శంకర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, ఏనుగంటి రవి, గంగాధరి సురేష్, ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమ్ రాజ్, అందె రంజిత్, ఎండి షాకీర్, ఇమ్మడి విజయ్ కుమార్, తుంపేట్ రాజు, గన్నవరం గంగాధర్ గట్టుపల్లీ నరేష్, మాణిక్యం గంగాధర్, అనుపురం లింబద్రి గౌడ్, గంట్యాల ప్రవీణ్, బాపురపు వెంకటేష్, వాసం లింబాద్రి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - దేశాభివృద్ధికి రాజ్యాంగమే పునాది..ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి, జనవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయన మాట్లాడారు... ఎందరో మహానుభావుల కృషి వల్ల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు కల్పించిందని, వాటిని సక్రమంగా పాటించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, రాబోయే రోజుల్లో బిజెపిని మరింత బలోపేతం చేయాలని



ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పరశురాం, ఉపాధ్యక్షులు కొమ్ము శీను, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, సందీప్ కుమార్, మల్లేష్, కిట్టు, గోపి, అర్జున్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజ్యాంగానికి తూట్లు.. ప్రజాస్వామ్యానికి వెన్నుపోట్లు...

### ఫిరాయింపుదారులకు జాతీయ జెండా ముట్టుకునే అర్హత లేదు...

### దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రండి: బీఆర్?ఎస్? నేతల సవాల్?...

### అంబేడ్కర్? సాక్షిగా శేరిలింగంపల్లి లో వినూతన నిరసన.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ.. అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదు. కన్నతల్లి లాంటి పార్టీని, నమ్మిన ప్రజలను మోసం చేసిన ద్రోహులు వారని శేరిలింగంపల్లి బీఆర్?ఎస్? నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లిలోని డాక్టర్? బి.ఆర్?. అంబేడ్కర్? విగ్రహం వద్ద బీఆర్?ఎస్? శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న నిరసన చేపట్టాయి. అంబేడ్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల పర్వంపై నిప్పులు చెరిగారు. అంబేడ్కర్? మళ్లీ పుట్టాల్సిన పరిస్థితులు ఏర్పడినవి....ఈ సందర్భంగా మాజీ కనీస వేతనాల బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, సిగ్గుచేటు. నేటి నాయకుల తీరు చూస్తుంటే.. వీరి భరతం పట్టడానికి అంబేడ్కర్? గారు మళ్లీ పుట్టి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీ ఫాం ఇచ్చిన పార్టీని వంచించి..ఎవరు బీ-ఫాం ఇస్తే గెలిచారో, ఏ గుర్తు చూసి



ప్రజలు ఓట్లు వేశారో.. ఆ పార్టీని, ప్రజలను నట్టేట ముంచడం హేయమైన చర్య. దైవసాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వీరు ప్రజాస్వామ్య వాదులా? లేక పదవీ వ్యామోహంతో కక్కుర్తి పడేవారాని ఘాటుగా ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టేలా, పార్టీ మారిన వారిని శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించేలా రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేడ్కర్? సాక్షిగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారీగా తరలివచ్చిన ఉద్యమకారులునిరసన కార్యక్రమంలో ప్లకార్డులు చేబూని నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్? నాయకులు మల్లికార్జున్ శర్మ, పర్నంది శ్రీకాంత్, గంగారాం సంగారెడ్డి, మిద్దెల మల్లరెడ్డి, తిరుమలేష్, బాబు మల్లేష్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్, కార్తిక్ రాయల, అడ్వకేట్ శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్, పొట్ట నరేందర్ యాదవ్, రాజు, ఎండీ సలీం, అనిల్ రెడ్డి, తౌటి సంతోష్ రెడ్డి, వంశీ, ఎండీ గౌస్, వర లక్ష్మీ, జామీర్, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్, శోభ, బాబ్యా, జే వీన్ రావు, నగేష్ రెడ్డి, గిరి, ఇబ్రహీం, సునీత, శభనా, దివ్య రెడ్డి, రాజీ, ఫయస్, శ్రీను సహా సుమారు 200 మందికి పైగా కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

## టీయూడబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 26జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని టియుడబ్ల్యూ- ఐజేయు నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులుగా గుర్రాల వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా వాసరి రవి, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్, సహాయ కార్యదర్శిగా గంగాధరి సురేష్, కోశాధికారిగా మచ్చ శేఖర్, కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి, అనుపురం లింబాద్రిగౌడ్, తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే- ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్, ఎనుగంటి రవి, పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్, సింగని



శ్యాంసుందర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### సాహెబ్ నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన 77 వ గణతంత్ర వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగోని చంద్రకాంత్ గౌడ్

ఎల్బీనగర్ 26 జనవరి77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాహెబ్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలు, కాలనీ సంక్షేమ సంఘాలు ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, పలు కుల సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను సాహెబ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువకులు పాల్గొన్నారు.





# శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన సంక్షేమ సంఘం అధ్యక్షులు పాటి రాంబాబు

ఎల్బీనగర్ 26 జనవరిబి.ఎన్.రెడ్డి నగర్

డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాటి రాంబాబు గౌడ్, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్న సబ్ ఇన్స్పెక్టర్ సంధ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంబాబు గౌడ్ అధ్యక్షతన జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మాచారి, కోశాధికారి డి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జైపాల్ నాయక్, టిసి మెంబర్లు సిహెచ్ లక్ష్మయ్య, ఆర్. రమేష్ లతో పాటు కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన రాసాల యాదయ్య

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 26( వార్త మిర్రర్):

ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాసాల యాదయ్య ను సన్మానించిన ఉపాధ్యాయులు విద్యార్థులు నారాయణపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాసార యాదయ్య , నాలుగో వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్ తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాసాల యాదయ్య ను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గాంధీభవన్ లో టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో గణతంత్ర వేడుకలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

ఎల్బీనగర్ 26 జనవరి ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు పాల్గొని ఆవిష్కరించారు. గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు పాల్గొన్నారు.






### ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు టి షర్ట్ లు వితరణ ...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం అడగగానే నేనున్నాను అని ముందుకు వచ్చిన గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి వంగరి సురేష్ విద్యార్థిని, విద్యార్థులకు...55 టీషర్ట్ లను దాదాపు 13000 వేల రూపాయల విలువ గల టీషర్ట్ లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు ఇలా ఏదోరకంగా సేవా చేసే అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం టి షర్ట్ దాత వంగరి సురేష్ ను స్థానిక నాయకులు సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఎండీ చాంద్ పాషా, ప్రధానోపాధ్యాయులు జూపెల్లి తిరుమలరావు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల అంజన్న గౌడ్, ఉపసర్పంచ్ ఎండీ చాశీదుపాషా, ప్రధానోపాధ్యాయులు తిరుమలు రావు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు జోగినిపెల్లి సౌజన్య తిరుపతి గౌడ్, మ్యాకల పురుషోత్తం, మ్యకల శారద, కొమురెల్లి శరత్, కచ్చాకాయల వనిత, ముల్క విజయేంద్ర ప్రసాద్, మ్యాకల రాజు, మంగళరావు గంగాధర్, మారంపెల్లి లత-గంగారాం, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

